మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



### జనవరి 1వరకు పోలీస్ ఆక్ట్

## శాంతి భద్రతల దృష్ట్యా అమలు

**మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి వెల్లడి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 2 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్‌జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు 02డిసెంబర్ నుండి1 జనవరి 2025వరకు,జిల్లాఅంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లాఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదన్నారు. నిషేధిత ఆయుధాలు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం పోగు చేయడానికి నిషేధించినట్లు తెలిపారు. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధములో వుంటాయన్నారు. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి హెచ్చరించారు.

## దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవచూపి దరఖాస్తు దారులకు న్యాయం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో బాధితుల నుంచి 53 దరఖాస్తులు తీసుకొని దరఖాసుదారుల సమస్యలపై కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి శాఖలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. శాఖల వారిగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్‌లు యూసుఫ్ అలీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.


పజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

## దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల,డిసెంబరు 2 ప్రభాతవార్త:**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 40 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి అనంతరం ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రచురించబడిన మాదక ద్రవ్యాల నిర్మూలన గోడపత్రికలను సంబంధిత జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. ఇట్టి గోడ పత్రికలన జిల్లాలోని అన్ని కళాశాలలో అతికించారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు, పాల్గొన్నారు.


ప్రజావాణి ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

## గురుకులాల విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయి

**బీసీ గురుకుల పాఠశాలని సందర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే**

**ఇటిక్యాల,డిసెంబరు 2 ప్రభాతవార్త :** అల్లంపూర్ నియోజకవర్గం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు అలాగే హాస్టళ్ళలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వసతులు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వసతులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అల్లంపూర్ఎమ్మెల్యే విజయుడు ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.పాఠశాలల్లో,హాస్టళ్లలో భోజనం తింటున్న విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్సలు పొందుతుండగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల బాట పట్టాలని కేటీఆర్ పిలుపు ఇవ్వగా అందులో భాగంగా సోమవారం అలంపూర్ చౌరస్తాలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సందర్శించి తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలోని వంటగది, తరగతి గదులను పాఠశాల ఆవరణను పరిశీలించారు. ప్రిన్సిపాల్‌తో సమావేశమై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను హాస్టల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ లో ఫ్యాన్లు.లైట్లు ఇంకా పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు. సింగిల్ విండో అధ్యక్షుడు గజేంద్రరెడ్డి,యువ నాయకుడు కిషోర్ తదితరులు ఉన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

**ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**బాలానగర్,డిసెంబరు 2 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో సోమవారం బాలుర, బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. నియోజకవర్గంలోప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి కోసం తాను కృషిచేస్తున్నా అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. లక్ష రుణ మాఫీ వడ్డీకే పోయిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే రూ.2లక్షలలోపు రుణమాఫీ చేసి, దేశంలోనే రికార్డు సృష్టించిందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే రూ.153 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టానన్నారు. రూ.56కోట్లతో – మిగతా2లో..


విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## మైత్రి క్లినిక్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 2 ప్రభా తవార్త:**రాష్ట్రవ్యాప్తంగా మైత్రి క్లినిక్ ఎల్ (ట్రాన్స్ జెండర్ క్లినిక్) ప్రారంభం సందర్భంగా సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్‌నగర్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సంపత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైత్రి క్లినిక్ (ట్రాన్స్ జెండర్ క్లినిక్)ను రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రి క్లినిక్ ద్వారా కౌన్సెలింగ్ (ఆరోగ్య/ఆరోగ్యేతర), సాధారణ ఆరోగ్య సేవలు, లైంగి కంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స, సామాజిక అర్హత – మిగతా2లో..


క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ట్రాన్స్ జెండర్

# నర్సింగ్ కళాశాలలకు శ్రీకారం

- వనపర్తికి నర్సింగ్, పారామెడికల్
- నారాయణపేటకు నర్సింగ్ కళాశాలలు ప్రారంభోత్సవం
- వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- తరగతులు సైతం ప్రారంభం..
- హర్షం వ్యక్తం చేసిన ఉమ్మడి జిల్లావాసులు


కళాశాలలు ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నారాయణపేట టౌన్ , డిసెంబరు 2 ప్రభాతవార్త :** వైద్య రంగంలో ఉమ్మడిపాలమూరులో విప్లవాత్మక మార్పులు చోటుచేసు కుంటున్నాయి. ఇప్పటికే ఐదు జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు కావడమే కాదు ప్రారంభానికి నోచుకోగా, తాజా వనపర్తి, నారాయణపేట కు నర్సింగ్ కళాశాలలు మంజూరయ్యాయి. ఈమేరకు హైదరాబాద్ ఎన్టీ ఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో జరిగిన ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టగా, వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన అక్కడి నుంచే ప్రారంభించారు. ఈమేరకు ఆయా జిల్లా కలెక్టర్లు కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అయితే తరగతులు సైతం ప్రారంభం కావడంతో విద్యార్థిలో కం యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.


విద్యార్థులతో కలిసి కళాశాలల ప్రారంభోత్సవాలు వీక్షిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా జిల్లెల చిన్నా రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి


వర్చువల్‌గా నర్సింగ్ కళాశాలను ప్రారంభించిన సీఎం, హాజరైన అధికారులు

**పారామెడికల్ కళాశాల రావడం సతోషం : జి చిన్నారెడ్డి**

వైద్య పరంగా వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలతో పాటు పారా మెడికల్ కళాశాల రావడం చాల సంతోషంగా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్ ద్వారా రాష్ట్రంలోని 16 నర్సింగ్ కళాశాలలు, 213 (108) అంబులెన్సులు, 28 పారామెడికల్ కళాశాలలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సునందిని, వైద్య విద్యార్థులతో కలిసి జిల్లా మెడికల్ కళాశాలలో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ 28 పారా మెడికల్ కళాశాలల్లో భాగంగా వనపర్తి జిల్లాకు ఒక పారా మెడికల్ కళాశాల మంజూరు అయ్యిందని తెలిపారు. ప్రస్తుతం మెడికల్ కళాశాలలో సోమవారం నుండి తరగతులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. పారా మెడికల్ కోర్సులో ఈసిజి విభాగంలో 10 మంది, అనస్థీషియా కోర్సులో 28 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని నేటి నుండి తరగతులు సైతం ప్రారంభం అయినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సునందిని తెలిపారు.

**పేటకు నర్సింగ్ కళాశాల..**

నారాయణపేట జిల్లాకు ఇటీవలే మంజూరైన నర్సింగ్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తికావస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్ నుంచే ప్రారంభించారు. అందులో భాగంగా నారాయణపేట నర్సింగ్ కళాశాలను కూడా వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. కాగా ముఖ్యమంత్రి ఆరోగ్య ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాల సమావేశ మందిరం వేదిక అయింది. సీఎం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్‌కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. సౌభాగ్యలక్ష్మి నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయ, మెడికల్ కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో నువ్వు నియంతలా వ్యవహరించావు

- మీ హయాంలో మెస్ చార్జీలు కూడా పెంచలేదు
- గురుకులాల్లో రాజకీయాలు సరికాదు
- రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం : టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు2 ప్రభాతవార్త:** గురుకులాల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాజకీయాలు చేయడం సరికాదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో గురుకుల సెక్రటరీగా పనిచేసిన ఎంత నియంతలా వ్యవహరించారో ప్రపంచానికి తెలుసునని ఎద్దేవాచేశారు. ప్రతిభతో ఎంపికైన గురుకుల ఉపాధ్యాయులను మీరు ఎంతగా వేదించారో వాళ్లలో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. అడ్డగోలుగా మీ అనుయాయులకు వంట కాంట్రాక్టులు, కూరగాయాలు, వంట సామాగ్రి కొనుగోలు కాంట్రాక్టు ఇచ్చి అనధికారికంగా సైన్యం ఏర్పాటు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీ హయాంలో కొన్ని వందల సంఖ్యలో పురుగుల భోజనం, కనీసం స్నానం చేయడానికి సబ్బులు కూడా ఇవ్వలేదనే ఉదంతాలు ఎన్ని సార్లు బయటి రాలేదని, ఇప్పుడు మీరు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో దాదాపు 15 వేల మందికి పదోన్నతులు, 11 వేల మందిని కొత్త నియామకం చేసింది మీకు కనబడడం లేదా అని అన్నారు. మీరు సెక్రటరీగా ఉన్న సమయంలో కనీసం ఒక్కసారి కూడా మెస్ చార్జీలు పెంచలేదని, రేవంత్ రెడ్డి నేచుర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లోనే 30 శాతం మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి పిల్లలకు పుస్తకాలు, యూనిఫాంలు ఇచ్చి మెరుగైన భోజన అందిస్తుంటే ఓర్వలేకనే మీరు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**గద్వాల, డిసెంబరు 2 ప్రభాతవార్త :** గద్వాల పట్టణ సమీపంలో గల సంఘాల రిజర్వాయర్ ద్వారా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కృష్ణమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీటి విడుదల చేశారు. ఎమ్మెల్యే కి రైతులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా రైతుల పండించిన వరి ధాన్యంలో కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమపథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.అదేవిధంగా రైతుల అభివృద్ధి కోసం సీఎం రైతులకు రైతుబంధు,రైతు రుణమాఫీ సన్న కారు రైతులకు 500రూపాయలు బోనస్‌లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే సంఘాల చెరువు ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. గద్వాల మండల పరిధిలోని పలు గ్రామాలకు,అదేవిధంగా గద్వాల పట్టణానికి కూడా సంఘాల చెరువు నీటిని ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి, కృష్ణ,శ్రీను నరహరి గౌడ్, రిజ్వాన్, నాయకులు గోవిందు, కురుమన్న, వంట భాస్కర్, లక్ష్మన్న, దౌలన్న, జగదీశ్వర్ రెడ్డి, గువ్వల గోపాల్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కి స్వాగతం పలుకుతున్న రైతులు, అధికారులు

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 2 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు,ఆర్డిఓ సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

**సర్వే డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయాలి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారంలను ఆన్లైన్ డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను వేగవంతం –మిగతా4లో..


ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

## ప్రజావాణిలో రైతు ఆత్మహత్యాయత్నం

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 2 ప్రభాతవార్త :** సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సాయి రెడ్డి అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామానికి చెందిన రైతు సాయిరెడ్డి తన భూమిని తన అన్నదమ్ములు సాగు చేయకుండా ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ గతంలో పలుమార్లు ప్రజావాణిలో విన్నవించుకున్నట్లు బాధితుడు పేర్కొన్నాడు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని మనస్థాపానికి గురైన రైతు సాయిరెడ్డి సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రజావాణి కార్యక్రమంలో ఉన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ రైతును చికిత్స నిమిత్తం వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రైతు సాయిరెడ్డికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఏది ఏమైనా ప్రజావాణిలో భూ సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినా పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి రెడ్డిని పరామర్శించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితునికి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. సాయి రెడ్డికి మెరుగైన చికిత్స అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు.


చికిత్స పొందుతున్న పాల్పడ్డ సాయి రెడ్డి

## ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలి

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ప్రతినిధి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చునని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్లో అవగాహన ర్యాలీలో ఎయిడ్స్ నియంత్రణపై ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఎయిడ్స్ నియంత్రణపై డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసా నివ్వడం ద్వారా వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపవచ్చన్నారు. ఇందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అవసరమైన అన్నిచర్యలు చేపడుతుందని తెలిపారు.ఎయిడ్స్పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నిరోధించగలమన్నారు.ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉంటూ వ్యాధిని అరికట్టాలన్నా రు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ. వెంకటదాస్, వైద్యులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, డిఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## చేనేత కార్మికులను ప్రోత్సహించాలి

**చేనేత జౌళి శాఖ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన అదనపు కలెక్టర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా చేనేత జౌళి శాఖ సంచాలకుల ఆదేశాల ననుసరించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చేనేత సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్ ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శన ఈ నెల 9 వరకు కొనసాగుతుందని, ఈ ప్రదర్శనలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన చేనేత సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన వివిధ రకాల వైవిధ్య వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు చేయనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాల ప్రదర్శన స్టాల్‌ను సందర్శించి వస్త్రాల కొనుగోలుతో చేనేత కార్మికులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు, డిపిఆర్ఓ శ్రీనివాస్, బిసి సంక్షేమశాఖ అధికారిణి ఇందిర, చేనేత జౌళిశాఖ ఏడిఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.



స్టాల్ ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

## ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.ప్రవీణ్‌కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో డిసెంబరు 2, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఎన్నుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇలాంటి ఉపన్యాస వ్యాసరచన పోటీలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని స్నేహ భావాన్ని పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని కాబట్టి విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొనవలెనని తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ కూడా ఆకలింపు చేసుకొని తమ దైనందిన జీవితంలో కూడా విద్యార్థులు తల్లిదండ్రులచే కూడా ఇలాంటి ఇంధన శక్తిని ఉపయోగించుకునేలా ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ బాలు యాదవ్ బైకానీ, సాయిబాబా, రమాదేవి, సాంఘిక శాస్త్ర ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో డిఇఓ ప్రవీణ్ కుమార్

## మొదలైన కల్వర్టు వంతెన నిర్మాణ పనులు

**ఇటిక్యాల, డిసెంబరు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామం నుండి సాసనూల్ గ్రామానికి వెళ్లే దారిలో రైతుల పంట పొలాలకు వెళ్లే వారి అధ్వానంగా మారడం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు ఒంటి చింతమాను వాగు కల్వర్టు వంతెన పూర్తిగా దెబ్బతింది. రైతులు పంట పొలాలకు వెళ్లి వ్యవసాయ పను లు చేసుకునేందుకు వీలుగా పాడైపోయిన కల్వర్టు వంతెనను మరమ్మతులు చేయిం చేందుకు ఏఐసిసి కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దృష్టికి తీసుకుపోయి కలెక్టర్ నిధుల నుండి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. మంజూరైన ఐదు లక్షలు నిధులతో ఒంటి చింత మాను వాగు కల్వర్టు వంతెనపై సిసి రోడ్డు. అలాగే మరమ్మత్తులు పనులు మొదలు పెడు తుండగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ పనులను పరిశీలిం చారు. వీరి వెంట అల్లా బకాష్. రాముడు. ఈదన్న. బాబు. శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలలో తపోవన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**దేవరకద్ర, డిసెంబరు 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రతిభ చాటారు. విశ్వహిందూపరిషత్ అధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో శిశుస్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన సృజన అనే విద్యార్థిని తృతీయ బహుమతి సాదించింది. అలాగే ప్రాథమిక స్థాయిలో కుమార్ అనే విద్యార్థి ప్రథమ స్థానంలో, రేవంత్‌రెడ్డి తృతీయస్థానంలో గెలుపొందారు. మాధ్యమిక స్థాయిలో శ్రావణి ప్రథమస్థానంలో, స్నిగ్ధ తృతీయ స్థాయిలో గెలుపొందారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన కుమార్, శ్రావణి ఈ నెల 8న హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాదించారు. ఈ సందర్భంగా భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య, నరసింహ్మలు, అమీర్, అమర్నాథ్, అనురాద, ఉమ, అపర్ణ, సబిహా, పావని, కల్యాణి, స్వప్న, శిరిష, భార్గవి, కరీష్మా, రీతు, కనీస్, స్వర్ణలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## శ్రీరంగాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు డిసెంబరు 2 ప్రభాతవార్త :** పెబ్బేరు ఉమ్మడి మండలంలో శ్రీరంగాపూర్ పట్టణంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్‌నాయకుల ఆధ్వర్యంలో శ్రీరాంగాపూర్ మండల కేంద్రంలోని నగరాల 3వసెంటర్, 2వ సెంటర్, శ్రీరంగాపూర్ వడ్ల కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. శ్రీహరి రాజు రైతులతో మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే కొనుగోలుచేసి ప్రభుత్వం, రైతులకు సహకరించాలని ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్ని సదుపాయాలు అందించాలని అలాగే రైతులు టిఆర్ఎస్ నాయకుల పొద్దుపోనీ మాటలు విని మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని సన్న రకం వడ్లకు 500 బోనస్ తో రైతులకు లాభమే అని మండల నాయకులు శ్రీహరి రాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఆసన్న, మార్కెట్ డైరెక్టర్ శంకర్ యాదవ్, నాయకులు రాజ వర్ధన్, సాయి నందన్, ఈశ్వరయ్య, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సిములు**

**జడ్చర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మహిళలు స్వయం ఉపాధితో రాణించి ఆర్థిక అభివృద్ధి చెందాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్స న్ కోనేటి పుష్పలత అన్నారు. బాదేపల్లి పట్టణంలోని ఉమెన్ డెవలప్ మెంట్ సొసైటీ కార్యాలయంలో సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలతను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలత మాట్లాడుతూ ఉమెన్ డెవలప్ మెంట్ సొసైటీ కుట్టు శిక్షణ కేంద్రంలో బ్యూటిషన్, జరదోషి, మగ్గం వంటి స్వయం ఉపాధి అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు కుట్టు శిక్షణతో పాటు మరికొందరికి జీవనోపాధి కలిగించడంలో శిక్షణ ఇస్తూ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా పర్యావరణ పరిరక్షణకు తన వంతు వస్త్రపు సంచులు కుట్టి ఉచితంగా పంపిణీ చేస్తున్న సొసైటీ అధ్యక్షురాలు బాలామణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సతీష్, పరమటయ్య, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్ గౌడ్, బ్యూటీషియన్ కోర్సు ఉపాధ్యాయురాలు రేవతి, కుట్టు శిక్షణ శిబిరం మహిళలు పాల్గొన్నారు.



బట్ట సంచులను పంపిణీ చేస్తున్న చైర్ పర్సన్ పుష్పలత, ఉమెన్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు

# భక్తిపారవశ్యంతో పులకించిన నార్లోనికుంట

**- వైభవంగా రథోత్సవం - ముగిసిన శివాంజనేయస్వామి ఉత్సవాలు**

**దేవరకద్ర, డిసెంబరు 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి రథోత్సవాన్ని సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభంగా నిర్వహించారు. గత నెల 29 నుండి దేవస్థానంలో స్వామి వారి ఉత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగానే నార్లోనికుంట శివాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని కన్నుల పండువలా నిర్వహించారు. దేవస్థానం వద్ద ముందుగా రథం ముందు సాంప్రదాయరీతిలో కుంభం పోసిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల గూండా ఊరేగించారు. రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. సన్నాయి వాయిధ్యాలు, పురహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణల మధ్య స్వామివారి రథం ముందుకు కదిలింది. ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. రథోత్సవం అనంతరం దేవస్థానం వద్ద స్వామివారికి భక్తులు వివిధ పూజలు నిర్వహించారు. కొంత మంది తమ మొక్కులు చెల్లించుకొన్నారు.

**ఘనంగా పల్లకిసేవ..**
దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి రథోత్సవం అనంతరం స్వామివారి పల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పల్లకిలో గ్రామపురవీధుల గూండా ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామంలో కళాకారులు వేసిన భజనలు, కోలాటాలు చూపరులను బాగా ఆకట్టుకొన్నాయి. అలాగే స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను కూడ నిర్వహించారు. దీంతో స్వామి వారి ఉత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని వెండి ఆభరణాలు, రకరకాల పూలతో అలంకరించారు. శివాంజనేయ స్వామి ఉత్సవాలలో భాగంగా దేవస్థానంలో వేదపండితుల అధ్వర్యంలో ప్రారంభమైన శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్ని ముగించారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘట్‌కేసర్ ఆత్మభోధ పీఠం సదానంద యోగీశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని దాదాపు 4 రోజుల పాటు దేవస్థానంలో నిర్వహించారు. అలాగే అఖండభజన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. స్వామివారి మూల విగ్రహాన్ని వివిధ వెండి ఆభరణాలు, రకరకాల పూలతో అలంకరించారు.



దేవాలయం ముందు పూజలు చేస్తున్న భక్తులు



నార్లోనికుంటలో స్వామివారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

# అన్ని రంగాలలో మహిళలకు తొలి ప్రధాన్యత : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూరు డిసెంబరు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రంగంలో కూడా మహిళలను అభివృద్ధిపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని అన్ని రంగాలలో మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని మొట్టమొదటిగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి నిరూపించగలిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి రంగంలో కూడా మహిళలు రాణించేందుకు ప్రభుత్వం చేయూతనిచ్చి ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కూడా ఎన్నడూ మహిళలకు ప్రాధాన్యత లభించిన దాఖలాలు లేవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మఖ్తల్ నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాజకీయాలకతీతంగా తాను సిద్ధంగా ఉన్నానని అందుకు గాను ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాల్సిం దిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ప్రత్యేక సిమెంట్ రోడ్డు వేయించేందుకు చర్యలు చేపట్టాలంటూ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేయగా గుడి నిర్మాణం పూర్తయిన వెంటనే రోడ్డు వేయించే బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్ట మైన హామీ ఇవ్వడంతో అయ్యప్ప స్వాములు సంతోషం వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ అధ్యక్షత వహించగా తాసిల్దార్ చాన్ భాష ,ఎంపీ డీవో శ్రీరామ్ రెడ్డి ,ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ,మఖ్తల్ నియోజ కవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,ఆత్మ కూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,పిఏసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలక్ష్మారెడ్డి, ప్రహ్లాద్ ,దామోదర్, మహేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూర్ ఎంపీపీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి

**అమరచింత డిసెంబరు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అలాగే పాఠశాలలో శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను పరిశీలించారు. పాఠశాలలో గదులకు తలుపులు విద్యార్థులకు త్రాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యాధికారులను మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రాత్రి వేళలో పాఠశాల ఆవరణలో కొందరు పోకిరీలు మద్యం తాగుతున్నారని పగిలిన మందు బాటిల్ పాఠశాలలో దర్శనమిస్తున్నాయని ఉపాధ్యాయులు మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో ఆవరణలో ఇలాంటి పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాత్రి వేళలో పోలీసులు గస్తీ ఉండాలని ఎస్సై సురేష్ కు చెప్పారు. అనంతరం పాఠశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. అనంతరం అమరచింత మండలానికి మంజూరైన 53 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్ ఎం అరుణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, శ్యామ్ కుమార్, ప్రకాశం ,పోసిరి విష్ణు, హనుమంతు నాయక్ ,జగన్ రెడ్డి ,వెంకటయ్య ,మాజీ ఎంపిటిసి లు మహంకాళి ,విష్ణు ,తిరుమలేష్ ,తౌఫిక్ ,రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింతలో అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

బాలానగర్ వయా పెద్దరేవల్లి గంగాపూర్ రోడ్డు మరో రెండు మూడు నెలల్లో పూర్తి అవుతుందన్నారు. నేను అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి పోయే ఎమ్మెల్యే కాద ని, కొబ్బరికాయ కొట్టిన తర్వాత పని పూర్తి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ పాలకవర్గ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీగా పాల్గొన్నారు.



# ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

**సోషల్ వర్క్ విభాగం విభాగధిపతి డా. బండి పర్వతాలు.. ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు పోటీలు**

**మహబూబ్‌నగర్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం డిస్ట్రిక్ట్ మెడికల్, హెల్త్ ఆఫీస్ పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీస్ లో సమిష్టిగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సోషల్ వర్క్ విభాగం విభాగధిపతి డా. బండి పర్వతాలు మాట్లాడుతూ ఎయిడ్స్ పైన విద్యార్థుల పాత్ర చాలా కీలకంగా ఉండాలని, సమాజాన్ని చైతన్యం చేయాలనీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**బహుమతులు అందజేత..** పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ రెడ్ రిబ్బన్ క్లబ్ 1ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 9 వారు ఎయిడ్స్ నియంత్రణలో వాలంటీర్స్ పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం పోటీలలో గెలుపొందిన వాలంటీర్స్ కు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలలో ఎంబీఏ ద్వితీయ సంవత్స రం విద్యార్థులు మహతి, గ్రీష్మ, వంశీ, ఉపన్యాసం పోటీలలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులు సుమయ్య, షాబాజ్, మేఘన, స్వర్ణ మాల్యా బహుమతులను గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రోగ్రాం అధికారి డా అర్జున్ కుమార్ పర్యవేక్షణ లో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం డిస్టిక్ జడ్జి ఇందిరా, డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కృష్ణ, డాక్టర్ సంపత్ డా. చంద్రశేఖర్, సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.




ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం

# ఎంపీడీఓ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ

**-ప్రతిజ్ఞ చేయించిన తహసీల్దార్, సీహెచ్ఓ**

**భూత్పూర్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం ఎంపిడీఓ కార్యాలయంలో మండల ఆరోగ్య కేంద్రంచే జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ప్రజావాణిలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు ఉద్యోగులు, సిబ్బందిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా తహసీల్దార్ రహమాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ వల్ల మానవజాతి మనుగడ సాఫీగా ఉంటుందన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి కనీస బాధ్యతని సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడీఓ శ్రీదేవి, ఎంఈఓ ఉషారాణి, ఏపీఓ విమల, మిషన్ భగీరథ ఏఈ చంద్రకాం త్, విద్యుత్‌శాఖ ఏఈ మ్యాథులస్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**అన్నాసాగర్‌లో విద్యార్థులకు కాలుష్యంపై అవగాహన** : పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాధిక పాఠశాల విద్యార్థులకు గాలి కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గాలి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక తీసుకోవాలని డాక్టర్ రాధిక సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదతో పాటు ఇతర ఉపాధ్యాయులు జ్యోతి, గుముడాల చక్రవర్తిగౌడ్, విజయలక్ష్మి, దేవి, అన్నె లియోనా తహసిన్, ఎఎన్ఎం జానకమ్మ, వెంకటేశ్వంనమ్మ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

## ఎమ్మెల్యేను కలసిన చక్రపూర్ గ్రామస్తులు

**మూసాపేట్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** మండలంలోని చక్రాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాదులో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిమధుసూదన్ రెడ్డి నివాసంలో కలిశారు. గ్రామంలో సిసిరోడ్ల మరియు ఐమాక్స్ లైట్లు యూత్ కమిటీ భవనం బీసీ కమిటీహాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరుచేయాలని కోరారు సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు నిధులు కచ్చితంగా మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు అదేవిధంగా గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి ప్రజలతో కలిసిమెలిసి వారికి ప్రభుత్వ పథకాలు చేరే విధంగా తమ వంతుగా సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబి లక్ష్మినారాయణ, ఉప్పరి చిన్న మల్లయ్య, గురకొండ ఆంజనేయులు, ఉప్పరి రమేష్, హుస్సేన్, ఊరకొండ రాములు ,జి బ్రహ్మయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలసిన చక్రాపూర్ గ్రామస్తులు

## రూ.2659 ధర పలికిన ఆర్ఎస్ఆర్

**దేవరకద్ర, డిసెంబరు 2 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 344 కింటాళ్ళ ఆర్ఎస్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2659 ధర పలికింది. అతి తక్కువగా రూ.2070 ధర పలికింది. అలాగే 15 కింటాళ్ళ శ్రీరామగోల్డ్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2936 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## కొత్తవారి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

**ఉప్పునుంతల, డిసెంబరు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ డా. చిన్న జంగిరెడ్డి వారి సౌజన్యంతో కొత్త చంద్రారెడ్డి, లక్ష్మమ్మల జ్ఞాపకార్థం పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీశాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. సోమవారం ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ డా.కొత్త చిన్న జంగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, కొత్త అచ్యుతారెడ్డి, పెనిమిళ్ళ జంగిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బిసి కాలనీలో దుప్పట్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

**మక్తల్ టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఆదివారం నాడు అంతర్జాతీయ ఎయిడ్స్ దినం సందర్భంగా మక్తల్ లోని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు 2005 మక్తల్ వారిచేత ఈ రోజు పాఠశాల విద్యార్థులకు అదేవిదంగా అక్కడికి వచ్చినవారికి ఎయిడ్స్ పై పూర్తిగా అవగాహనా కల్పించడం జరిగినది. అలాగే శాసన సభ్యులు వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ హాజమ్మ, జి.నారాయణ ఆర్‌టిఐ నారాయణ పేట్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌లింగం, ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి రావూఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మైత్రి క్లినిక్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి భాగం..

సేవలు, ఇతర క్లినికల్/ ల్యాబ్ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.కృష్ణ , డిడబ్ల్యుఓ జరీనా, డా. శశికాంత్, డా. భాస్కర్‌నాయక్, ఆర్ఎంఓ జరీనా, డా.నజ్మ, డా. స్వప్న , డా. విజయ్ శేఖర్, హెచ్‌డిఎస్ మెంబర్ రాఘవేందర్, డిడబ్ల్యు సూపరింటెండెంట్ వరప్రసాద్ , సిహెచ్ఓ రాములు, హెల్త్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అక్క తమ్ముడు మృతి

◆ ముగ్గురికి గాయాలు... మరొకరి పరిస్థితి విషమం


మృతి చెందిన మనోజ్ (ఫైల్)


మృతి చెందిన పద్మ (ఫైల్)


లారీని ఢీకొట్టిన కార్

**కొత్తకోట డిసెంబరు 2 ప్రభాతవార్త:** కాసేపు అయితే గమ్యం చేరుకుంటాం అనుకున్నారేమో అంతలోపే విధి విక్రుహించింది. కాలం కన్నెర్ర చేసి రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. మనోజ్ అనే యువకుడు తన అక్కను, బావను వాళ్ళ పిల్లలను హైదరాబాద్ లో వదిలి పెట్టడానికి కార్‌లో వెళ్తూ ఆగి ఉన్న లారీ ని ఢీకొని అక్క తమ్ముడు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన హైదరాబాద్ ఔటర్ రింగ్‌లో సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ (25) అక్క పద్మ (30) బావ వెంకటేష్ వారి ముగ్గురు పిల్లలు అర్జున్, గంగా, యమున కలిసి ఆదివారం గ్రామానికి వచ్చి నాయినిపల్లి మైసమ్మ దగ్గర మొక్కులు తీర్చుకొని గ్రామానికి చేరుకున్నారు. సోమవారం తెల్లవారుజామున అక్క, బావ పిల్లలను హైదరాబాద్ లో వదిలి వెళ్ళడానికి కార్ లో బయలుదేరాడు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లోని ఉప్పుగూడ సమీపంలో వెళ్తుండగా ముందు ఆగి ఉన్న లారిని వెనక బలంగా ఢీకొట్టింది. దింతో కార్ లో ఉన్న అక్క పద్మ, తమ్ముడు మనోజ్ అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటేష్, గంగా, యమున గాయాలు కాగా అర్జున్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఊటహుటిన హాస్పిటల్ కు తరలించారు. అక్క తమ్ముడు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి. జరిగిన సంఘటను తెలుసుకున్న ప్రతి ఒక్కరి చేత కంతతడి పెట్టించింది.

# కృష్ణా నది బ్రిడ్జి పక్కన ఘోర రోడ్డు ప్రమాదం


బస్సును ఢీకొన్ని లారీ దృశ్యం

**కృష్ణ, డిసెంబరు 2 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని కృష్ణా మండలం, గుడేబల్లూరు శివారులోని చెక్ పోస్ట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయచూరు నుండి హైదరా బాద్ వెళ్తున్న ఆర్‌టిసి బస్సును వెనకనుండి వేగంగా వచ్చిన లారీఢీ కొట్టింది. బస్సులోనుంది కిందికి ఎగరబోయిన ఓవ్యక్తి బస్సు కింద పడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు మహబూబ్ నగర్ జిల్లా, హన్వాడ మండలం, టంకర గ్రమస్తుడుగా గుర్తించారు. అదృష్టావశాత్తు మిగతావారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# కిష్టాపూర్‌లో స్థల వివాదం పరిష్కారం

**నూతన పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**ధన్వాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ధన్వాడ మండలం కిష్టాపూర్లో గత కొన్ని నెలల నుంచి ఓ స్థలం వివాదంలో ఉండింది. "నూతన పంచాయతీ భవనం నిర్మించాలని స్థానికంగా కొంత మంది నాయకులు అనుకున్నారు. అయితే ఈ స్థలాం ప్రభుత్వంది కాదని మా సొంత స్థలం అంటు అప్పట్లో రాత్రికి రాత్రి ఓ చిన్న గుడారం ఏర్పాటు చేశారు. ఈ స్థలం కోసం వివాదం కొనసాగుతూ నచ్చింది మాది అంటు ఒకరు. కాదు ప్రభుత్వానిది అంటూ ఇంకొక్కరు ఇలా సమస్యతో ఇక్కడ నిర్మించాలనుకున్న పంచాయతీ భవన నిర్మాణం వాయిదా పడుతూ వచ్చింది. కిష్టాపూర్‌లోని 142 సర్వే నెంబర్ స్థల వివాదం ఇటీవల పరిష్కారం అయ్యింది. ఇటీవలే ఎమ్మెల్యే చిట్టెం పర్నికరెడ్డి వివాద స్థలంలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివాద స్థలం పరిష్కారం కావడం రూ.20 లక్షలతో నూతన పంచాయతీ భవానికి శంకుస్థాపన చేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం పంచాయతీ భవనం శిథిలావస్థలో ఉంది 142 సర్వే నెంబర్లు 400 గజాల్లో నూతనం పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

**గోపాల్ పేట డిసెంబరు 2 ప్రభాతవార్త:** గోపాల్ పేట మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన ద్యారాపోగు నాగన్న (74) గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గోపాల్ పేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న ద్యారా పోగు (వనపర్తి) నాగన్న మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి గోపాల్ పేట్ మండ లాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డికి తెలియజేశారు. వారు వెంటనే వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గోపాల్ పేట్ టౌన్ నాయకులు మేఘన్న అభయ హస్తం ద్వారా బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో కేతేపల్లివెంకటయ్య, మాజీ ఎంపీటీసీమేస్త్రి బాలయ్య, కొంకలి కృష్ణయ్య, తెలుగు బాలయ్య, బైండ్ల భాస్కర్, కర్రోళ్ల రాములు, కొంకలి వెంకటేష్, శ్రీశైలం, కొంకలి రవి, కావేల రాములు, కర్రోళ్ల కురుమయ్య, సామెల్, రవి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 66 మోసాలు

◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి ◆ జడ్చర్లలో కాంగ్రెస్ వైఫల్యాల చార్జిషీట్ విడుదల



**జడ్చర్ల, డిసెంబరు 2 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వందలాదిగా హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బిజెపి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ మోసాలను ఎండగాడుతూ ప్రజల్లో చేతను తెచ్చి కాంగ్రెస్ నాయకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీసే విధంగా బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ వైఫల్యాలను చార్జిషీట్ జడ్చర్ల మండల కేంద్రంలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ కళాభవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ2 లక్షలు, రైతుబంధు సంవత్సరానికి 15000 అని, మాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు రూ.2,500 అని, కొత్త రేషన్ కార్డులు, పింఛన్ 2000 నుంచి 4000 చేస్తామని, నిరుద్యోగ భృతి రూ.3000 రూపాయలని, రైతు కూలీలకు 12 వేల రూపాయలని, 10 పంటలకు 500 బోనస్ అని చెప్పి బోగస్ చేశారని ఆరోపించారు. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇల్లు, తెలంగాణ అమరవీరులకు 250 గజాల ప్లాటు ఇలా ఎన్నో వాగ్దానాలు చేసి ఇచ్చిన హామీలు గాలికి వదిలి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచే దిశగా ఈనెల5వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలునిర్వహించి రాష్ట్ర ప్రభుత్వాన్నిఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి, జనార్దన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహిత్‌రెడ్డి, బోయ బాలకృష్ణ, ఎడ్లబాలవర్ధన్ గౌడ, రాజేష్, మధు గౌడ్, తిరుపతి, రమేష్ జి, వెంకట్, శ్రీనాథ్ అమర్నాథ్ గౌడ్, శ్రీనివాస్ గౌడు ,రవి కృష్ణ మల్లేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 2 ప్రభాతవార్త**

వనపర్తి ప్రతినిధి డిసెంబరు 02 ప్రభాతవార్త : తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఏడాది కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. సోమవారం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన మేరకు జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన 2కే రన్ ఆర్డీవో ఆఫీస్ వరకు చేరుకొని, తిరిగి బాలుర కళాశాల మైదానానికి చేరుకొని ముగింపు జరిగింది. 2కే రన్లో విద్యార్థులు, యువకులు, పోలీసులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొని ఉత్సాహంగా పరుగు తీశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మన్ననలు చూరగొంటుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా డిసెంబర్ 9వ తేదీ వరకు రోజూ వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అందులో భాగంగానే నేడు 2కే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైకుల దొంగతనం కేసును ఛేదించిన గద్వాల పోలీసులు

■ ఆరుగురు నిందితుల అరెస్టు

■ వివరాలు వెల్లడించిన ఎస్పీ శ్రీనివాస్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్

**గద్వాల డిసెంబరు 2 ప్రభాతవార్త :** బైక్ దొంగలు అరుగురిని అరెస్టు చేసి, సుమారు 30 లక్షల విలువ చేసే ద్విచక్ర వాహనాలు స్వాధినం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ పరిచయం ద్వారా స్నేహితులు అయి ఒక ముఠాగా మారి రాత్రి సమయాల్లో కాలనీలలో రెక్కి నిర్వహించి ఇండ్ల ముందు నిలిపిన బైక్ లను దొంగతనం చేసి తీసుకెళ్లే ముఠాను గద్వాల్ పోలీసులు ఛేదించి, 6 గురు నిందితులను ఉదయం 05:00 గంటల సమయంలో అరెస్టు, వారి నుండి దొంగలించిన 35 బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 28 జి. రేణుక నివాసం హరిజనవాడ, రాం నగర్ గద్వాల టౌన్ అను మహిళా గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం ఏమనగా తేదీ 13.11.2024 న రాత్రి సమయంలో తమ ఇంటి ముందు పార్కింగ్ చేసిన యమహా ఫాసినో స్కూటీని ఎవరోగుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని ఈ బైక్ యొక్క విలువ అందాజా 40 వేల రూపాయలు ఉంటుందని, కావున తమ బైకు దొంగలించిన వ్యక్తులపై చట్టరీత చర్య తీసుకోవాలని గద్వాల టౌన్ ఎస్ఐకి ఫిర్యాదు ఇవ్వగాగద్వాల టౌన్ ఎస్ఐసిఆర్‌నంబర్ 301/2024 యు/ఎస్ 303(2) బిఎన్ఎస్‌గా కేసు నమోదు చేయడం జరిగింది.

1.ముద్దాయిల వివరాలు: 1. గాంధీ చిన్న, నివాసం చింతల పేట, గద్వాల్ 2. నాగరాజు నివాసం చింతల పేట, గద్వాల్ 3. వంశీ నివాసం 2వ రైల్వే గేట్, గద్వాల్ 4. రఫీ నివాసం నల్ల కుంట, గద్వాల్ 5. నవీన్ నివాసం దంతనూర్, మధనాపురం మండలం, వనపర్తి జిల్లా 6. వహీద్ నివాసం కొత్తకోట, వనపర్తి జిల్లా 7. ఆదర్శ్ కొత్తకోట, వనపర్తి జిల్లా 8.రాధాకృష్ణ నివాసం మధనాపురం మండలం, వనపర్తి జిల్లా

2. గతం లో నమోదు అయిన కేసుల వివరాలు : గద్వాల్ టౌన్ లో గతంలో నమోదు ఐన 7 బైక్ దొంగతనం కేసులలో నిదితులుగా గుర్తించడం జరిగింది.

3.నేరము చేసిన విధానము : పరిచయం ద్వారా స్నేహితులు అయి ఒక ముఠాగా ఏర్పడి రాత్రి సమయాల్లో కాలనీలలో రెక్కి నిర్వహించి ఇండ్ల ముందు నిలిపిన బైక్ లను దొంగతనం చేసి తీసుకెల్లీ తక్కువ ధరకు అమ్ముకొని అట్టి డబ్బులతో జల్సాలు చెయ్యడం వీరి పని అని ఎస్పీ తెలిపారు. వీరిలో కొందరు బైక్ లు దొంగతనం చేయగా మిగిలిన వారు వాటిని కలెక్ట్ చేసుకొని అమ్మి వచ్చిన డబ్బులు పంచుకోవడం వీరిపని అన్నారు. అదే విదంగా గద్వాల్ ఫిర్యాది బైక్ సంబంధించి ఎ1: గాంధీ చిన్న, ఎ2: నాగరాజు ఎ3: వంశీ ఎ4: రఫీ ఈ నలుగురు రెండు బైకులపై అర్ధరాత్రి వేళ కాలనీలలో రెక్కీ చేస్తూ హరిజనవాడ రామ్‌నగర్ లోని జి. రేణుక ఇంటి ముందర ఉన్న యమహా ఫాసినో స్కూటీని మాస్టర్‌కి తో అన్‌లాక్ చేసి స్కూటీని దొంగలించి అట్టి స్కూటీని ఎ5: నవీన్ కు 20వేల రూపాయలకు అమ్మేసారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్ సూచనలతో డిఎస్పీ కె. సత్యనారాయణ, గద్వాల సీఐ టి.శ్రీను స్వీయ పర్యవేక్షణలో గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి 2 నాడు ఉదయం 05:00గంటల సమయంలో గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి బైక్ పై అనుమానస్పదంగా రావడం గమనించి అట్టి బైక్ పై వస్తున్న వ్యక్తిని ఆపి వాహనం యొక్క పత్రాలు చూపించమని అడగగా, అతను తన దొంగతనం చేసిన ఒప్పుకొని ఇతర నేరాలు కూడా ఒప్పుకున్నాడన్నారు. అతనితో పాటు ఇంకో ముగ్గురు వ్యక్తులు (ఎ2,ఎ3,ఎ4) కలిసి బైక్ దొంగతనాలు చేసిన తర్వాత వాటిని (ఎ5,ఎ6,ఎ7,ఎ8 ) వారికి అమ్మేవారని చెప్పారు. వీళ్ళు చేసిన ఇతర దొంగతనాలు వివరాలు చెబుతూ దొంగతనం చేసిన బైక్‌లను చూపించడం జరిగిందన్నారు. ఈ కేసుకు సంబందించి ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో పట్టుకొని పూర్తిగా దర్యాప్తు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ వ్యక్తుల నుండి 35 బైకులను రికవరీ చేయడం జరిగిందన్నారు. వీటి విలువ అందాజా 30 లక్షల రూపాయలన్నారు. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన టౌన్ ఎస్సై కళ్యాణ్ రావ్, సిబ్బంది చంద్రయ్య పిసి-3221, ఇస్మాయిల్ పిసి-3220, లను క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు.

# గురుకుల పాఠశాలలో వసతులు కరువు

**గురుకులాల బాట పట్టిన బిఆర్ఎస్వి నాయకులు**


ఎర్రవల్లి గురుకుల పాఠశాలలో బియ్యాన్ని తనిఖీ చేస్తున్న బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య

**ఇటిక్యాల, డిసెంబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో. కళాశాలలో ప్రభుత్వ హాస్టల్ల లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందకపోవడం విద్యార్థులు అనారోగ్యానికి గురై అస్వస్థపాలవుతున్నారని అలాగే సమస్యలతో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని ఇది ప్రభుత్వం చేతగాని తనమని బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య విమర్శించారు. బి ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు గురుకుల పాఠశాలల బాట లో భాగంగా సోమవారం బి ఆర్.ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య బృందం మండలంలోని ఇటిక్యాల మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించగా పాఠశాలకు గేట్లు తాళం వేసి ఉంచారు. అలాగే బీచుపల్లి గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించగా అక్కడ కూడా గేటుకు తాళం వేసి ఉంచడంతో నిరసన తెలిపారు. అలాగే ఎర్రవల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి అందులో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 48 మంది విద్యార్థులను ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఆరోపించారు. 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాల గురుకుల పాఠశాలలలో. ప్రభుత్వ హాస్టల్ల లో చదువుకుంటున్న విద్యార్థులకు కనీస వసతులు లేవని అలాగే నాణ్యమైన భోజనం వండి పెట్టడం లేదన్నారు. గురుకుల పాఠశాలలో సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లగా గేట్లకు తాళాలు వేయడం దుర్మార్గమని ప్రభుత్వం నిర్బంధించిన మాత్రాన పాఠశాలల తనఖీ ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ లోపలి నుంచి బయటకు వచ్చి గేటు బయట మమ్మల్ని నిలబెట్టి మాట్లాడించే పరిస్థితి ప్రభుత్వం తీసుకురావడం వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీచుపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తాగు నీరు సక్రమంగా అందడం లేదని అలాగే చాలా సమస్యలు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని ప్రిన్సిపాల్ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వివరించారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనంఅందడం లేదని హాస్టల్ భవనాలకు కిటికీలు సరిగ్గా లేవని కళాశాల అద్దె భవనానికి 10 నెలల పాటు ప్రభుత్వం అద్దె చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం దిగివచ్చి గురుకులాలలో, హాస్టళ్లలోవిద్యార్థులకుఅన్ని రకాల వసతులు కల్పించాలని నాణ్యమైన భోజనం వండి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు మాజ్, మత్తాలి, మాధవ్, రాజు, రామకృష్ణ, బషీర్ పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

**మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి**



**మక్తల్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే మక్తల్ శ్రీపడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి అన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసారి జాతర ఉత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లను చేయాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాగు నీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అలాగే భక్తులు దర్శనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జాతరలో జేబు దొంగల బెడద అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జి. బాలకృష్ణారెడ్డి, జి.లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, రాజశేఖర్ రెడ్డి, ఆలయ ధర్మకర్త ప్రాణేశ్ చారి, సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే శాంతియుత జీవనం

**వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య**

**తెలకపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యమని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి భక్తి, సేవ, పరోపకారం లాంటి సహకార గుణాలనుపెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 45 రోజులు కర్ణ కఠోర దీక్షతో చేపట్టిన అయ్యప్ప మాలాధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం గురు స్వాముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడుల అనంతరం అయ్యప్ప స్వాములను మండల పురవీధుల గుండా భక్తి పాటలతో, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు గురుస్వాములతో కలిసి కేరళరాష్ట్రంలోని అయ్యప్ప దేవాలయ సన్నిధానానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకుటుంబసభ్యులు, హనుమాన్ మాలాధారణ స్వాములు, అయ్యప్ప స్వాములబంధువులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

**విధి నిర్వహణ అంకిత భావంతో**

# ప్రజలకు సేవలు అందించాలి

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అన్నారు. సోమవారం 09 నెలల ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరుతున్న 78కానిస్టేబుళ్లకు 47 మంది సివిల్ కానిస్టేబుల్లకు పోలీస్ స్టేషన్ వారిగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే 31 మంది అర్మడ్ రిజర్వు పోలీసులకు జిల్లా స్పెషల్ పార్టీ కి పోస్టింగ్ ఇచ్చి వారికి జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగబాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాల్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగిఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్ల అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో జిల్లాలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని, విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలనుసక్రమంగా నిర్వర్తించాలనిసూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగంకలగకుండాప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసంఉన్నత హోదా కోసంశ్రద్ధగా తమవిశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలనిమరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఎస్‌బి సిఐ రామ్‌లాల్, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సైలు శివశంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, నాణ్యతగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ నుపూర్తి చేయాలన్నారు. ఫారమ్స్‌నుచాలా జాగ్రత్తగా భద్రపరచాలని, ఈవిషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగ వాతావరణం లో ప్రజా పాలన విజయోత్సవాలు.. నేను పండుగ వాతావరణం లో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 9 తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 4న మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**కల్వకుర్తి, డిసెంబరు2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమ నేతలకు సముచిత స్థానం కల్పిస్తుంది. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన తెలంగాణ మలి దశ ఉద్యమ నేత వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఉమ్మడి జిల్లాలో మొదటగా తన ఎంపీటీసీ పదవికి రాజీనామ చేసిఎంతో మందికి స్ఫూర్తిగానిలిచారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సంజీవ్‌కుటుంబానికి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ పదవి కేటాయించింది. ఈ నెల 4 కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా వావిల్ల మనీలా ప్రమాణం కల్వకుర్తి వ్యవసాయ కమిటీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గ ఈ నెల 4న ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారు. వావిళ్ల సంజీవ్ కుమార్‌యాదవ్ భార్య వావిల్ల మనీలా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట మంత్రులు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు రాష్ట ముఖ్య నేతలు హాజరు కానున్నారు. సోమవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సభ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కల్వకుర్తి, డిసెంబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరా అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కలను సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోలబ్ధిదారులకు మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఫ్రూట్స్, వెజిటబుల్ కార్వింగ్ ఫెస్టివల్

**బిజినేపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త :** పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం నిర్వహించిన ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ కార్వింగ్ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారికి అందుబాటులో ఉండే కూరగాయలు , పళ్ళు, ఆకుకూరల సహాయంతో రకరకాల ఆకారాలను తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన వినాయకుడి బొమ్మ డాల్ఫిన్ రకరకాల చేపలు ఆక్టోపస్ పక్షుల బొమ్మలు చాలాఆకట్టుకున్నాయి. ఎంఈఓ రఘునందన్ శర్మ మాట్లాడుతూ ఫంక్షన్ల సమయంలో కార్వింగ్ నిపుణులు చూడముచ్చటగా రకరకాల ఆకృతుల్ని పండ్లు, కూరగాయలతోనే తీర్చిదిద్ది ప్రదర్శన విద్యార్థులు చేయడంఅద్భుతంగా ఉందన్నారు. చూడగానే ముచ్చటగా అనిపించేలా రకరకాల జంతువుల్ని తయారు చేసి విద్యార్థులు ఆధునికకళాకారులు అనిపించుకున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ టీచర్ రమాదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైనోద్దీన్ ఉపాధ్యాయ బృందం కృష్ణయ్య, పూర్ణచంద్రకళ, ఎస్వి రాజు, రాఘవేందర్ రెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు2 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చిప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త :** ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని షీటీమ్ ఇన్చార్జ్ ఎస్సై సునీత అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, పోక్సో చట్టం, మహిళలు, అమ్మాయిలు వేధింపులకు పాల్పడినతీసుకోవాల్సిన చర్యలు, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సునిత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యానాలనుపెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, భరోసా సెంటర్ టీం ప్రమీల, దేవి, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకై అందరి సహాయ సహకారాలు ఉండాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం సోమవారం విగ్రహ ప్రతిష్టాపన ఉత్సాహ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విరాళాల సేకరణ విరాళాల సేకరించారు. విగ్రహ స్థాపనకై తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ దామరగిద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దన్ కన్నిరెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అడుగగానే విరాళం అందజేసిన కన్నిరెడ్డికి, చందా రూపంలో ఆర్థిక సహాయంఅందజేసిన ప్రతి ఒక్కరికి చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విగ్రహ స్థాపనకోసం ముఖ్య నాయకులు, గ్రామప్రజలసహాయ సహకారాలు అందించాలని కోరారు.